# ప్రజాశక్తి

గురువారం 19 జనవరి 2023 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా






రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రచార వాహనాలను ప్రారంభిస్తున్న కలెక్టర్లు డిల్లీరావు, రంజిత్ బాషా

## కఠినంగా నిబంధనల అమలు

### రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రారంభంలో కలెక్టర్లు డిల్లీరావు, రంజిత్ బాషా

**ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) :** వాహన చోదకులు తప్పనిసరిగా నిబంధలను పాటించేలా చర్యలు తీసుకోవాలని, మద్యం మత్తులో వాహనాలను నడిపితే లైసెన్స్‌లను రద్దు చేయాలని, జిల్లాలో తరచు జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్ డిల్లీరావు, పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం విజయవాడ, మచిలీపట్నంలలోని కలెక్టరేట్లలో జరిగిన కార్యక్రమాల్లో డిల్లీరావు, బాషా పాల్గొన్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు దాదాపు 50 శాతం ద్విచక్ర వాహనాలే కారణమవుతున్నాయన్నారు. వీటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా అతివేగంతో వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణమవుతున్న వారి పట్ల నిర్ధాక్షణ్యంగా వ్యవహరించాలన్నారు. డిటిసి పురేంద్ర మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులు చేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలుత రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రచార వాహనాన్ని, వాల్ పోస్టర్లను, బ్యానర్లను కలెక్టర్ విడుదల చేసి రోడ్డు భద్రతలో పాలుపంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈసమావేశంలో డిసిపి శ్రీనివాస్, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్‌మోషే, డియంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, ఎన్‌జివో బి.రామమోహన్‌రావు, సుదీక్షన్ ఫౌండేషన్ అధ్యక్షులు చిగురుపాటి విమల పాల్గొన్నారు. మచిలీపట్నంలో కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడం అందరి బాధ్యతన్నారు. వచ్చే పదేళ్లలో 50 శాతం రోడ్డు ప్రమాదాలను నివారించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రయాణీకులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వాహనాలను నడపాలని కొత్తగా శిక్షణ పొందిన డ్రైవర్లకు సూచించారు. జిల్లాలో చాలా వరకు రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా కచ్చితంగా రోడ్డు ప్రమాదాలను నివారించగలమన్నారు. అనంతరం ఆయన రహదారి భద్రతా వారోత్సవాలపై పోస్టర్లను ఆవిష్కరించి, జెండా ఊపి అవగాహనా ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, డిటిఒ సీతాపతి, డిఎస్‌పి రమేష్ బాబు పాల్గొన్నారు.

## క్వారీలపై పర్యవేక్షణ కరువు

### ఇంకా ఎన్‌టిఆర్ జిల్లాలోనే గనులశాఖ ఎడి కార్యాలయం

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

జిల్లా పునర్విభజన జరిగి తొమ్మిది నెలలైనా గనులు, భూగర్భ వనరులశాఖ విభజన పూర్తికాలేదు. పునర్విభజనకు ముందు విజయవాడ, నందిగామల్లో ఉన అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయాలు ఇంకా అక్కడే కొనసాగుతున్నాయి. మట్టితవ్వకాలు, ఇసుక, బుసక తరలింపునకు సంబంధించిన క్వారీలకు ఈ శాఖ ఇచ్చే అనుమతులపై పారదర్శకత లేకపోవడంతో కృష్ణాజిల్లాలో బుసక, ఇసుక అక్రమరవాణా విచ్చలవిడిగా సాగుతోంది. ఇసుక, బుసక తవ్వకాలకు అవసరమైన క్వారీలకు, ప్రయివేటు వ్యక్తులకు సంబంధించిన వ్యవసాయ భూములు, ఇసుక పూడికల తొలగింపునకు అనుమతులివ్వడంలో భూగర్భ గనులశాఖ కీలకంగా ఉంటుంది. ఇసుక, బుసక, మట్టి అక్రమ రవాణా నియంత్రించడంతోపాటు నిబంధనల మేరకు తవ్వకాలు జరుగుతున్నాయ లేక ఉల్లంఘనలకు పాల్పడుతున్నారా అన్నది ఈ శాఖ అధికారులు పరిశీలించి అక్రమాలు చోటు చేసుకోకుండా నియంత్రించాల్సి ఉంది. అయితే పునర్విభజన తర్వాత ఇసుక, బసుక తరలింపు, మట్టి అక్రమ తరలింపులపై ఈశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడింది.

**పారదర్శకత లేదు...పర్యవేక్షణ లేదు**

ఇసుక, బుసక తవ్వకాలకు గనులు, భూగర్భ వనరుల శాఖకు సంబంధించి ఏ గ్రామాల పరిధిలో క్వారీలకు అనుమతించిందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. దీంతో అక్రమార్కులు విజృంభిస్తున్నారు. కృష్ణాజిల్లాలో కృష్ణానది కరకట్టపొడువునా ఎక్కడబడితే అక్కడ క్వారీల సమీపంలో ఇసుక, బుసక తవ్వకాలు జరుపుతున్నారు. ఘంటసాల మండలం పాపవినాశనంలో ఎస్‌సి సొసైటీ లంక భూముల సమీపంలోని కృష్ణానదికి లోపల కరకట్టను అక్రమార్కులు తవ్వుకుపోయారు. కృష్ణానది వరదప్రవాహాన్ని అడ్డుకోవడంలో కీలకంగా ఉండే లోపల వరదకట్ట ఈ ప్రాంతంలో బలహీనపడిందని గ్రామస్తులు వాపోతున్నారు. చల్లపల్లి మండలం వెలువోలులో ఇటీవల బుసక తవ్వకానికి వచ్చిన పొక్లెయిన్‌ను గ్రామస్తులు అడ్డుకున్నారు. మోపిదేవి మండలం ఉత్తర చిరువోలులంకలో పండగను ఆసరా చేసుకుని అక్రమార్కులు తవ్వకాలు చేపట్టారు. స్థానికులు ఒత్తిడితోనే నదీ పరీవాహక ప్రాంత అధికారులు ఈ అక్రమ బుసక తవ్వకాలను అడ్డుకున్నారు. సాధారణంగా అక్రమ రవాణాకు పాల్పడుతున్న యంత్రాలను, వాహనాలను అధికారులు సీజ్ చేయాల్సి ఉంది. అయితే చిరువోలులంక, వెలువోలు వద్ద స్థానికులు అడ్డుకున్న వాహనాలను సైతం అధికారులు వదిలేయడం చర్చనీయాంశమవుతోంది. మామూళ్ల మత్తులో పడ్డ కొందరు అధికారుల ప్రోద్భలంతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలకు ఊతమిస్తోంది.

## గుడివాడలో ఉద్రిక్తత

### ఎన్‌టిఆర్ వర్థంతిలో టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య తోపులాట



జూనియర్ ఎన్‌టిఆర్ జెండాలతో ప్రదర్శన చేస్తున్న వైసిపి శ్రేణులు

**ప్రజాశక్తి - గుడివాడ :** ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహణలో ఒకరికొకరు పోటీపడి వాగ్వాదాలకు దిగడంతో గుడివాడలో ఉద్రిక్తత ఏర్పడింది. బుధవారం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద రావి వెంకటేశ్వర్రావు నేతత్వంలో ఎన్టీఆర్‌కు నివాళుల ర్పిస్తున్న తరుణంలో అటుగా కొంతమంది వైసిపి కార్యకర్తలు జూనియర్ ఎన్టీఆర్ ఫోటోలు పెట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించుకుంటూ వచ్చారు. దీంతో ఒక్కసారిగా ఇరు పార్టీల కార్యకర్తలు నినాదాలు చేసుకున్నారు. ఒకరికొకరు నెట్టుకున్నారు. ఈ ఘటనలో ఒకరు గాయపడ్డారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కార్యకర్తలు సంయమనం పాటించకుండా కవ్వింపు చేష్టలకు దిగడంతో పోలీసులు రంగంలోకి దిగి టిడిపి, వైసిపి శ్రేణులను అక్కడి నుండి పంపివేశారు. ఎన్‌టిఆర్ స్టేడియం ఆధ్వర్యాన జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో మాజీ మంత్రి, స్థానిక ఎంఎల్‌ఎ కొడాలి నాని పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎన్టీఆర్ గొప్పతనాన్ని గుర్తించి జిల్లాకు ఆయన పేరు పెట్టారన్నారు. ఎన్టీఆర్ పేరు, ఫోటోలతో అనేకమంది రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ తమకు ఆదర్శమంటూ నేడు కొందరు ముసలి కన్నీరు కారుస్తున్న కొందరు నాయకులు ఆయనకు వెన్నుపోటు పొడిచి క్షోభకు గురి చేశారన్నారు. ఎన్టీఆర్ పదవిని దొంగలించిన దొంగలను ఆయన అభిమానులు మట్టి కరిపించాలని పిలుపునిచ్చారు. అలాగే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ టు ఎన్టీఆర్ అనే నినాదంతో నాగవరప్పాడు వంతెన వద్ద, ఎన్‌టిఆర్ స్టేడియం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడలో ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి నిర్వహించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అట్లూరి బసవయ్య కళ్యాణమండపం వద్ద అన్నదానం నిర్వహించారు. మొబైల్ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బందరు మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు, మాజీ ఎంఎల్‌ఎ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్న మనేని వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, పామర్రు టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు.



టిడిపి ఆధ్వర్యాన ర్యాలీ చేస్తున్న దృశ్యం



వైసిపి, టిడిపి శ్రేణులను పంపేస్తున్న పోలీసులు

# డ్రోన్ల ద్వారా భూసర్వే : ఎంఎల్ఎ

**ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ మండలంలోని పల్లగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష పథకంలో డ్రోన్ ల వినియోగం, వాటి పనితీరును నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం పరిశీలించారు. భూముల రీసర్వే వివరాలు, సర్వే కోసం వినియోగించే పరికరాలను, సర్వే ద్వారా వస్తున్న ఫలితాలను జగన్ మోహన్ రావు కి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష పథకం ద్వారా భూముల రీ సర్వేకు శ్రీకారం చుట్టారని అన్నారు. దాదాపు 100 సంవత్సరాల తర్వాత సమగ్ర స్థాయిలో భూ సర్వే జరుగుతుందని, దీనిలో పూర్తిస్థాయి ఆధునిక



టెక్నాలజీ ద్వారా డ్రోన్ లను వినియోగించి, అక్షాంశాలు - రేఖాంశాలతో సహా పారదర్శకంగా సర్వే నిర్వహించి హద్దు రాళ్ళను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్ర, ఎమ్మార్వో నరసింహారావు, సర్వేయర్ సూయ్యరావు, గ్రామ సర్పంచ్ రవి కిరణ్ రెడ్డి, ఎంపిటిసి రాము, గ్రామ రైతులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమా...ఎందుకు జోక్యం చేసుకుంటున్నారు

**ప్రజాశక్తి - విజయవాడ రూరల్ :** మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు తన కుటుంబ విషయంలో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని వివాదాస్పద స్థలం యజమాని ఆలూరి చిన్నా తల్లి ఎ. శేషరత్నం అనే వృద్ధురాలు ప్రశ్నించారు. తమ ఇంటికి తాము వెళితే మాజీ మంత్రి ఉమా తన కార్యకర్తలతో కలిసి అనవసర రాద్ధాంతం చేశారని ఆమె ఆరోపించారు. వివాదాస్పద స్థలాన్ని తన కుమారుడు ఆలూరి చిన్నాకు బహుమతిగా ఇచ్చిన శేషారత్నం, ఆ తర్వాత ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ డిల్లీరావు సహాయంతో తన డీడ్‌ను వెనక్కి తీసుకుని, జనవరి 17న ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు తహశిల్దార్, పోలీసుల సహాయంతో వెళ్లగా, టిడిపి నేతలు ఆందోళన చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో శేషారత్నం గొల్లపూడిలోని తన నివాసంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి దేవినేని ఉమా అనవసరంగా వైసిపి నాయకులు, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్‌పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. వాస్తవానికి వైసిపి వారికి ఈ విషయంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తలశిల రఘురామ్‌తో తనకు బంధుత్వం ఉన్నప్పటికీ, ఆయన ఎన్నడూ ఈ విషయంలో జోక్యం చేసుకోలేదన్నారు. తమ కుటుంబం టిడిపికి కట్టు బడి ఉందని, పార్టీ కోసం ఎంతో త్యాగం చేశామని చెప్పారు. తన కుమారుడు చిన్నాకు సొంత ఇల్లులేదని, ఇప్పటికీ అద్దె ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. కానీ, దేవినేని ఉమా మాత్రం ఇల్లు కొనుగోలు చేసుకుని ఎంచక్కా కుటుంబంతో ఉండటంలేదా అని ప్రశ్నించారు. పార్టీ పేరుతో తామేమీ ఆస్తులను కూడబెట్టలేదని, కానీ, దేవినేని ఉమా అన్యాయమైన రాజకీయాలు చేస్తున్నా రన్నారు. అనవసరంగా తమ కుటుంబాన్ని రోడ్డుపైకి తెచ్చారని మండిపడ్డారు. ఇదేనా పార్టీ అధినేత చంద్రబాబు వారికి నేర్పించిన నీతి అని ప్రశ్నించారు.

## మైలవరంలో 'నరకాంక్ష' సినిమా షూటింగ్ ప్రారంభం

**ప్రజాశక్తి-మైలవరం :** మైలవరంలో 'నరకాంక్ష' పేరుతో సినిమా షూటింగ్ బుధవారం ప్రారంభమైంది. స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హీరో, హీరోయిన్‌లపై సినీ నటులు, రంగస్థల కళాకారులు వీరంకి వెంకట నరసింహారావు క్లాప్ కొట్టగా తొలి షాట్‌ను చిత్రీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నాని మాటా ్లడుతూ ప్రముఖ దర్శకుల వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశానని, మొదటి చిత్రంగా 'వశం' తీసానని, రెండవ చిత్రంగా నరకాంక్షను తీస్తున్నానన్నారు. గ్రామీణ నేపథ్యంలో సస్పెన్స్ థ్రిల్లర్‌గా సాగే సినిమా మైలవరంలోని పరిసర ప్రాంతాలలో నెల రోజులపాటు చిత్రీకరిస్తామన్నారు.

## వృద్ధాశ్రమానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి-వీరులపాడు :** మండలంలో నరశింహారావుపాలెం గ్రామంలో క్రాంతి కరుణా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాశియ్య నిర్మల్ వృద్ధాశ్రమ భవన నిర్మాణానికి కంచికచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఆసరా లేని నిరుపేద వద్ధులకు ఆశ్రయం కల్పించేందుకు ఫౌండేషన్ ఛైర్మన్ నిర్వాహకులు ముందుకు రావటం అభినందనీయమన్నారు. ఆర్థికంగా ఉన్నవారు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి చేయూతనివ్వాలన్నారు. ఫౌండేషన్ ఛైర్మన్ పసుపులేటి బ్రహ్మారావు, కార్యదర్శి తిరుపతమ్మ, ఎంపిటిసి శీలం రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ లు పోలేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డు టీచర్ అన్నమ్మ మృతి

**ప్రజాశక్తి-నందిగామ**

నందిగామ మూడో వార్డులో నివాసముంటున్న ఎంజిహెచ్ స్కూలు రిటైర్డు టీచర్ కామ అన్నమ్మ బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. విశ్రాంతి ఉపాధ్యాయురాలు (అన్నమ్మ టీచర్) ఎంజిహెచ్ హై స్కూల్‌లో ఉపాధ్యాయురాలుగా మంచి పేరు తెచ్చుకున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో విజయవాడ హాస్పటల్లో చేరారు. బుధవారం తెల్లవారుజామున విజయవాడలో మతి చెందారు. ప్రజల సందర్శనార్థం స్థానిక ఎం జి హెచ్ హై స్కూల్ రోడ్డు నందు స్వగృహం లో ఉంచారు. నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు నివాళులర్పించారు.

# వైసిపి నాయకులు వేమా జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-కంచికచర్ల :** కంచికచర్ల పట్టణ వైసిపి అద్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు జన్మదిన వేడుకలను బుధవారం కంచికచర్ల లో ఘనంగా నిర్వహించారు. వేమా సురేష్ బాబు యూత్ ఆధ్వర్యంలో అభిమానులు స్థానిక నెహ్రూ సెంటర్‌లో జాతీయ రహదారి పక్కన పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ, వేమా జన్మదిన కేక్ కటింగ్ చేశారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు కంచికచర్ల లో వేమా సురేష్ ఇంటికి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కనగాల రవికుమార్, వెలుగు సిసి భాస్కర్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు వేమా సురేష్ కు పూల మాలలు వేసి, శాలువలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, వైసిపి నాయకులు వేమా సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం స్థానిక యన్ యల్ ఆర్ కళ్యాణ్ మండపం లో వేమా సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సమక్షంలో, వీయస్‌బీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కటింగ్ చేశారు. వీయస్‌బీ యూత్ సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్

## సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి కంచికచర్ల :** గ్రామాల్లో అభివద్ధి పనులకు చేయటానికి రాజకీయాలు ఆటంకం కాకూడదని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని నిధులు 30 లక్షల రూపాయల వ్యయంతో మండలంలోని పెండ్యాల గ్రామంలో ముస్లిం ఏరియా, బీసి కాలనీల్లో చేపట్టిన సీసీ రోడ్లు నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాల్ని, ఎన్నికల తర్వాత గెలిచిన ప్రజాప్రతినిధులు రాజకీయాలకతీతంగా అభివద్ధి పనులు చేపట్టటంలో పోటీ పడాలన్నారు. పెండ్యాల గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణానికి ఎంపి కేశినేని నాని నిధులు కేటాయించటం అభినందనీయమన్నారు. అభివద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ షేక్ మల్లికా భానో అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిటిసి షేక్ బడే హజరత్, ఏఈ రవి కుమార్, టిడిపి నాయకులు షేక్ షబ్బీర్, గ్రామ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుడి ప్రాణాలు కాపాడిన పోలీసులు

- సకాలంలో ఆస్పత్రిలో చేర్చిన పోలీసులు

**ప్రజాశక్తి -తిరువూరు :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి తరలించిన ప్రాణాలు కాపాడారు తిరువూరు పోలీసులు. విసన్నపేట మండలం వేమిరెడ్డి పల్లికి చెందిన వ్యక్తి బైక్ పై తిరువూరు వస్తుండగా లక్ష్మీపురం సమీపంలో అదుపుతప్పి కింద పడిపోయాడు. అదే సమయంలో అటుగా వస్తున్న సీఐ ఆర్. భీమరాజు, సెక్టార్ - 1 ఎస్సై సీహెచ్. దుర్గాప్రసాద్, సెక్టార్ - 2 ఎస్సై పద్మారావులీజ్ రహదారిపై గాయా లతో అపస్మారక స్థితిలో ఉన్న అతను వివరాలు కూడా చెప్పే పరిస్థితిలో లేకపోవడంతో హుటాహుటిన సీఐ ఆర్. భీమరాజు తన కారులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో చికిత్స అందడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి వ్యక్తి ప్రాణాలు కాపాడిన సీఐ, ఎస్సైలకు ప్రజల అభినందనలు తెలిపారు.



ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడు

## వైద్యుల సూచనలతో ఆరోగ్యంగా ఉండాలి

**ప్రజాశక్తి-వీరులపాడు :** మండలంలోని అల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలోని రంగాపురం గ్రామంలో ఫ్యామిలీ పిజీషియన్ ప్రోగ్రాం అమలు తీరును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.మాచర్ల సుహాసిని బుధవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట త్మకంగా ప్రవేశ పెట్టిన ఆరోగ్య ఫ్యామిలీ పథకం పనితీరును ఆమె పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు సలహాలు సహకారం తీసుకొని ఆరోగ్య వంతులు కావాలని, అందరు ఆరోగ్యంగా ఉంటే దేశమే సురిషితంగా ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గౌతమి బాబు,స్పందనలు, హెల్త్ సిబ్బంది గ్రామ సర్పంచి కోటి తదితరులు పాల్గొన్నారు

## పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-నందిగామ**

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని శాసనసభ్యుల కార్యాల యంలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్‌లను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు బుధవారం అధికారులతో కలిసి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ కళాశాలల్లో అవగాహన సదస్సులు, ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు ప్రమాదాల నివారణ పై సాంకేతిక పరిజ్ఞానంతో అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మహమ్మద్ మస్తాన్, రవాణా శాఖ అధికారి రాజు, నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## నూతన గృహం ప్రారంభం

**ప్రజాశక్తి-వత్సవాయి :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గృహ నిర్మాణాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని జడ్పిటిసి ఏసుపోగుదేవమని, వైస్ ఎంపీపీ కొలిగిపో వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో జగనన్న గహ నిర్మాణ కాలనీలో యేసపోగు కుమారి నూతన గహాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. వత్సవాయి సర్పంచ్ భూక్య సీతమ్మ, సొసైటీ అధ్యక్షులు రంగి శెట్టి ముక్తేశ్వ రరావు, మండల పార్టీ అధ్యక్షులు గాదెల రామారావు పాల్గొన్నారు.




## కత్తెర పురుగు ఉధృతిని నియంత్రించుకోవాలి

**ప్రజాశక్తి-వత్సవాయి :** మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధతిని నియంత్రించుకోవటానికి వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని విజయవాడ జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి బి. సత్యవతి అన్నారు. బుధవారం మండలంలోని భీమవరం గ్రామంలో గ్రామ సచివాలయంలో జిల్లా వనరుల కేంద్రం విజయవాడ వారి ఆధ్వర్యంలో రైతులకు మొక్కజొన్న పంట సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని తెలిపారు. దీని నివారణకు ఏమామెక్సిన్ బెంజోమేట్ ఎకరానికి 80 గ్రాములు చొప్పున పిసికారి చేసుకోవాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు శాస్త్రవేత్త వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కత్తెర పురుగు నివారణకు తొలి దశలో వేప నూనె ఎకరానికి 400 గ్రాములు పిసికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్, గ్రామ వ్యవసాయ నాయకులు అరవిందు జి స్వప్న గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేన అధ్యక్షుడిగా రమేష్

**ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ నియోజకవర్గ కాపు సంక్షేమ సేన అధ్యక్షునిగా నందిగామకు చెందిన కర్రి రమేష్ నియమితులయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్య చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ వారికి రాష్ట్ర కన్వీనర్ డా.బూరగడ్డ శ్రీనాథ్, ఉమ్మడి కష్ణా జిల్లా అధ్యక్షులు నెరుసు కష్ణాంజనేయులులకు రమేష్ కతజ్ఞతలు తెలిపారు.

## వీఆర్‌ఓల డైరీ ఆవిష్కరణ

**ప్రజాశక్తి -వత్సవాయి :** వీఆర్వోల సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వత్సవాయి తహసీల్దార్ వైకుంఠ రావు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయి తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోల డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అబివృద్ధికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాడుగుల రవి, ఎంఈఎఫ్ నాయకులు కుక్కల సురేష్ కుమార్, జాన కోటయ్య, ఎస్కే సుభాని, పరమేష్, గురవయ్య, పాల్గొన్నారు.

# బాలికల భద్రత అందరి బాధ్యత :జెసి

**ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) :** బాలికల భద్రత అందరి బాధ్యతని ఇందుకోసం ప్రతి ఒక్కరు అవగాహన కల్పించడంలో ముందుండాలని అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా స్థాయి అధికారులు పరిశీలించాలని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో పాఠశాలలు, వసతి గృహాలకు అందించే ఆహారంపై జిల్లా స్థాయి అధికారులతో స్పెషల్ డ్రైవ్ ఫర్ గర్ల్స్ వీడియో కాన్ఫరెన్స్, ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలు, వసతి గృహాల్లో భోజనం వికటించకుండా అధికారులు పర్యవేక్షణ చేసి అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే పరిశీలించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. లింగ వివేక్షపై ప్రజలకు అధికారులు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లో బ్రూణ హత్యలు జరక్కుండా వైద్యశాఖ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. రక్తహీనత అనేది ఒక తీవ్రమైన ప్రపంచ ప్రజారోగ్య సమస్య అని జాయింట్ కలెక్టర్ అంటూ ఇది ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 42 శాతం గర్భిణీ స్త్రీలలో 40 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలకు సమగ్రమైన పౌష్టికాహారం అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాస్థాయి మండల స్థాయి అధికారులు నిరంతర పర్యవేక్షణ అయా కేంద్రాలపై ఉండాలన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ప్లానింగ్ అధికారిణి వై. శ్రీలత, సోషల్ వెల్ఫేర్ డిడి కె సరస్వతి, బిసి వెల్ఫేర్ అధికారి సి హెచ్ లక్ష్మి దుర్గ,జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరర్ నాయక్, సమగ్ర శిక్ష ఎపిసి ఏ.శేఖర్ ,ఐసిడిఎస్ పిడి సువర్ణ, డి ఆర్ డి ఏ పిడి ప్రసాద్, జిల్లా విద్యా, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జెసి




## మభ్యపెట్టేలా ఉద్యోగ సంఘ నేతల వైఖరి

**ప్రజాశక్తి-చల్లపల్లి :** రాష్ట్రంలో ఉద్యోగుల జేఏసీ పేరుతో ప్రముఖ ఉద్యోగ సంఘ నేతల వైఖరి లక్షలాదిమంది ఉద్యోగులు,పెన్షనర్ల ను మభ్య పెట్టేలా ఉందని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు విమర్శించారు. బుధవారం చల్లపల్లిలో విలేకరులతో సురేష్ బాబు మాట్లాడుతూ గతంలో పిఆర్సీ పై,ప్రస్తుతం డిఏ ల చెల్లింపులపై జెఏసి నేతల అత్యుత్సాహ పత్రికా ప్రకటనలు ఇందుకు ఉదాహరణలు అని అన్నారు. సంక్రాంతికి ఉద్యోగులకు, వెన్షనర్లకు పెండింగ్ లో ఉన్న డీఏలలో ఒక డిఏ చెల్లిస్తామని ముఖ్యమంత్రి తమతో చెప్పినట్లు మీడియా సమావేశంలో వెల్లడించడం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు పెన్షనర్లకు తీవ్ర ఆవేదనకు గురి చేశారని అన్నారు. జేఏసీ నేతలు తమ ఆదిపత్య ధోరణి, ప్రభుత్వం దగ్గర మెప్పుకోసం అరాట పడుతున్నారు తప్ప ఉద్యోగుల ప్రయోజనాలు, ఆత్మగౌరవం కాపాడేలా వ్యవహరించకపోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నేతలు చింతల శ్రీనివాసరావు మేడేపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

# కెపి రెడ్డయ్య మృతి తీరనిలోటు

**ప్రజాశక్తి - మొవ్వ :** అఖిల భారత యాదవ మహాసభ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపి, బహుజన నేత కెపి రెడ్డయ్య మృతి తీరని లోటని రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. మొవ్వ మండలం కారకంపాడులోని స్వగృహంలో పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్ధసారధి, కుటుంబ సభ్యులను కేశన పరామర్శించారు. దివంగత నేత కెపి రెడ్డయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘననివాళులర్పించారు. చట్టసభలలో బిసి రిజర్వేషన్ల అమలు, దేశంలో ఎక్కువ మంది ఆధారపడిన వ్యవసాయం, పశుపోషణ రంగాల అభివద్ధికి కెపి రెడ్డయ్య అవిశ్రాంత కషి చేశారని కొనియాడారు. బిసి కార్పొరేషన్ డైరెక్టర్ అనుచూరి ప్రభాకర్, వైఎస్ఆర్ సిపి బిసి సెల్ కాకినాడ జిల్లా అధ్యక్షులు అన్ని రాజబాబు, సైన్స్ అండ్ టెక్నాలజీ ఛైర్మన్ డాక్టర్ పీతాని అన్నవరం నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

**ఎంఎల్ఎకు ప్రముఖుల పరామర్శలు** : తండ్రి మరణంతో విషాదంలో ఉన్న పెనమలూరు ఎంఎల్ఏ కొలుసు పార్ధసారథిని బుధవారం మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్, మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రొండి కష్ణ యాదవ్, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషుబాబు ,పామర్రు, మొవ్వ, పమిడిముక్కల జడ్పిటిసి సభ్యులు, టిడిపి నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు తదితరులు పరామర్శించారు. దివంగత నేత కెపి రెడ్డయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


నివాళులర్పిస్తున్న కేశన శంకరరావు

## మట్టి ఖర్చులకు నగదు అందజేత

**ప్రజాశక్తి కోడూరు :** కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఖాతాదారులైన రుణ గ్రహీతలైన తోట స్వాములు మతి చెందగా మట్టి ఖర్చులు నిమిత్తం స్వాములు కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు విశ్వనాధపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తరుపున సంఘ చైర్ పర్సన్ తోట వెంకట నాంచారమ్మ, సీఈవో చుండూరు రమేష్ బుధవారం స్వాములు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాధపల్లి గ్రామ ప్రముఖులు కొండవేటి వీర వెంకట నారాయణరావు, తోట వెంకట దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపు వాహనాలు మాయం

**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ :** మచిలీపట్నం కార్పొరేషనులో చెత్త తరలించే వాహనాలు ఒక్కొక్కటిగా మాయమౌతున్నాయి. నగర కార్పొరేషనుకు చెందిన హెల్త్ సెక్షనులో వినియోగించే లక్షల విలువ చేసే రెండు భారీ వాహనాలు మాయమైనట్లు తెలుస్తుంది. జగనన్న స్వచ్ఛ సంకల్పం కోసం ఇంటింటి చెత్త సేకరణ పథకానికి వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ కోసం ట్రక్కులను (చెత్త బండి) కేటాయించారు. ఇదే అదునుగా మరమ్మతులకు పంపించిన రెండు వాహనాలు మాయం చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో సంచలనం రేకెత్తించిన వాహనాల మాయం వ్యవహారం ఎవరి మీదకు వస్తుందోనని అధికారులు ఎవరికీ తెలియకుండా దాచిపెట్టారు. చివరికి విజిలెన్స్ అధికారుల దృష్టికి వెళ్లడంతో నగరపాలక సంస్థ పరిధిలో చెత్తను తొలగించే రెండు కాంపాక్ట్ వాహనాలు అదశ్యంపై సమగ్ర విచారణ జరుపుతున్నారు. 2017 లో మరమ్మత్తులు నిమిత్తం బయటకు పంపించిన వాహనాలు ఒక్కొక్కటిగా మయమైనట్లు తెలుస్తుంది. ఈ పూర్తి వ్యవహారంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్ హస్తముందని సిబ్బంది అంటున్నారు. సిబ్బంది మున్సిపల్ వాహనాలకు సరైన ఇన్వార్డు, ఔట్వర్డ్ నమోదు చేసే రికార్డ్ నిర్వహణ కూడా చేయలేని పరిస్థితి నెలకొంది. ఇదే విషయంపై మున్సిపల్ కమిషనర్ చంద్రయ్యను వివరణ కోరగా వాహనాలు మాయం అయినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మున్సిపల్ ఇంజనీరు పి. శ్రీకాంత్‌ను విచారణాధికారిగా నియమించినట్లు తెలిపారు.

**పాత వాహనాలు మాయం**

**కొత్త వాహనాలకు మించిన భారం**

బండికి మించిన భారంతో ఉన్న చెత్త బండ్లను చూసి ఏమి చేయలేని పరిస్థితి నగరంలో ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. చెత్త పన్ను వసూళ్లలో సమస్యలు తలెత్తడంతో రాబడి పూర్తిగా తగ్గిందని, దాంతో చెత్త సేకరించే ట్రక్కులు సంఖ్య తగ్గించినట్లు తెలుస్తుంది. తెల్లవారుజామునే వార్డుల్లోకి వెళ్లి ఇంటింటి చెత్త సేకరణలో ట్రక్కులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. తరచూ బండి నిండుతుండటం, మరమ్మత్తులు గురికావటంతో పూర్తిగా చెత్త తరలించలేని పరిస్థితి ఏర్పడుతుంది. అధికారుల నిర్లక్ష్యం వలన కేటాయించిన వాహనాల నిర్వహణ సరిగా లేక కార్పొరేషన్లోని చెత్త సేకరణ బండ్లు మూలన పడుతున్నాయి. శానిటరీ సిబ్బంది చెత్తను వార్డులలోనే ఒక చోటకు చేర్చి మూడు, నాలుగు రోజులకు ఒకసారి




చెత్తను డంప్ యార్డుకు తరలిస్తున్నారు. దీంతో ఈ మూడు, నాలుగు రోజులు వార్డులు డంప్ యార్డులుగా తలపిస్తున్నాయి. అంతే కాదు చెత్త బండి భారం మించి నింపటంతో రహదారి పొడవునా జారి పడుతున్న వ్యర్థాలు, చెత్తతో వస్తున్న దుర్గంధం పాదచారులకు, వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా చెత్త ట్రక్కుల సంఖ్య పెంచి, చెత్త బండి భారం తగ్గించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## చెన్నకేశవరావుకు ఘన నివాళి

**ప్రజాశక్తి -మొవ్వ :** నేటికీ పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నిబద్ధతగల కమ్యూనిస్టు యోధుడు పరుచూరి చెన్నకేశవరావు అని అఖిల భారత రైతు సంఘం అధ్యక్షులు రావుల వెంకయ్య కొనియాడారు. మొవ్వ మండలం పెదపూడి గ్రామానికి చెందిన దివంగత కమ్యూనిస్టు నేత, ప్రజానాట్య మండలి కళాకారుడు పరుచూరి చెన్నకేశవరావు 20వ వర్ధంతి కార్యక్రమం కూచిపూడి- పెదపూడి సెంటర్లోని కామ్రేడ్ చలసాని కాంచన రావు కమ్యూనిస్టు భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి దగాని సంగీతరావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆర్ పిచ్చయ్య, జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి టీ. తాతయ్య, చెన్నకేశవరావు భార్య రాధాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**ప్రజాశక్తి-బంటుమిల్లి :** కొద్ది రోజుల క్రితం గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న బంటుమిల్లి మండలం విశాలాంధ్ర విలేకరి మాగంటి కనక చింతయ్యను బుధవారం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ డిప్యుటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ పరమర్శించారు. చింతయ్య ఆరోగ్యస్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. చింతయ్యను పరామర్శించిన వారిలో పెడన మండలం సినియర్ పాత్రికేయులు పుట్టి కృష్ణప్రసాద్, ఏపీయూడబ్ల్యుజె ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు, బంటుమిల్లి మండల సీనియర్ పాత్రికేయులు నందిగామ శివ శంకర వర ప్రసాద్, పులి మల్లికార్జునరావు, గొర్ల చంటి, జంపాని కోటయ్య తదితరులు ఉన్నారు.




## ధాన్యంతో మానసిక ప్రశాంతత

**ప్రజాశక్తి-అవనిగడ్డ, చల్లపల్లి :** మనిషి ధ్యానం చేయడంతో పాటు శాఖాహారం తీసుకోవడం ద్వారా ఆయు:ప్రమాణం పెరుగుతుందని సంత్ సదానంద గిరి స్వామి మహారాజ్ అన్నారు. అవనిగడ్డలోని ఎస్‌విఎల్ క్రాంతి కళాశాలలో బుధవారం ధ్యానం, ఆధ్యాత్మిక సందేశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమా మహేశ్వరరావు, కళాశాల ఇంటర్ డిగ్రీ ప్రిన్సిపాల్స్ ఎన్‌వి నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, గుంటూరు పిరమిడ్ ధ్యాన కేంద్రం మాస్టర్లు వెలగపూడి లక్ష్మీనారాయణ, పార్థసారథి, పూర్ణచంద్రరావు, శ్రీనివాసరావు, నాగాయలంక పిరమిడ్ కాలేజీ మాస్టర్లు ఈశ్వర్, పద్మ, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్ కాలేజీలో బుధవారం జరిగిన ధ్యానం కార్యక్రమంలో హిమాలయ యోగి సంత్ సదానందగిరి స్వామి మహారాజ్ మాట్లాడారు. కళాశాల కరస్పాండెంట్ దుట్ట శివరాం ప్రసాద్, ధ్యానరత్న వెలగపూడి లక్ష్మణరావు, కొత్తపల్లి విజయ సారథి, శివ, యోగ మాస్టర్ క్రాంతి కుమార్, నాంచారయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు పవర్ కట్

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** మండలంలో గ్రామ పంచాయతీలకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపేయటంతో గ్రామాల్లో అంథకారం నెలకొంది. విద్యుత్ బిల్లుల బకాయిలు చెల్లించకపోవడంతో మండల పరిధిలో 11గ్రామ పంచాయతీలకు విద్యుత్ అధికారులు సరఫరా నిలిపేయటంతో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో విద్యుత్ లేక కార్యకలాపాలు నిలిచి పోయాయి. మైనర్ పంచాయతీలైన చినఓగిరాల, ఆకునూరు, కడవకొల్లు, జబర్లపూడి, శాయిపురం గ్రామాలతో పాటు మేజర్ పంచాయతీలకు సైతం విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు సైతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటే కనీస వసతులు కల్పించేందుకు రూపాయి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో విద్యుత్ బిల్లులు ఎట్లా చెల్లించాలని మైనర్ పంచాయతీల సర్పంచ్‌లు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి


**ప్రజాశక్తి-విజయవాడ:** సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సినీ ప్రపంచంలో విభిన్న పాత్రలకు ప్రాణం పోసిన మకుటంలేని మహారాజు ఎన్‌టి రామారావు రాజకీయ నాయకుడిగా, పేద బలహీన వర్గాల ప్రజలకు వినూత్నమైన పథకాలను అమలు చేసి వారి హృదయాల్లో చిరస్మరనీయులుగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ డిల్లీరావు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ 1949వ సంవత్సరంలో పల్లెటూరు చిత్రం ద్వారా సినీ రంగంలో అడుగు పెట్టారన్నారు. 1983లో రాజకీయ రంగ ప్రవేశం చేసి ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని, కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** పట్టణంలోని ఎన్టీఆర్ రోడ్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. నందిగామ గాంధీ సెంటర్, చందాపురం, హనుమంతుపాలెం తదితర చోట్ల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య, టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ రూరల్:** గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వన్ సెంటర్‌లో ఎన్‌టిఆర్‌కు నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రూరల్ గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. **ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోమటి సుధాకర్‌రావు, లంక నితీష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వీరులపాడు:** అల్లూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, పల్లెకంటి రోశయ్య, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర్రండ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైడిమర్ల కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచులు జానలపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఉయ్యూరు అంజిరెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ ప్రారంభించారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలో పలు చోట్ల అన్నదానం, రక్తదానం, వస్త్రదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగూర్, కర్రి రాజేష్, రేపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు. 34వ డివిజన్‌లోని మజీద్ సెంటర్లో టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ హబీబ్, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిసిపోగు రాజేష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** చెవిటికల్లు రోడ్డు సెంటర్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ షబ్బీర్, దిలావర్, గుత్తా రత్నం, అన్నదాత రామకృష్ణ, వేమా వెంకట్రావు, బర్రె శంకరరావు తదితరులు పాల్గొన్నారు. గొట్టుముక్కలలో జరిగిన కార్యక్రమంలో గొట్టుముక్కల సర్పంచ్ తుల్లిమిల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్ నాథ్, నాయకులు మాగంటి బాబు, పుల్లారావు, మూరకొండ ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి బికాలనీ వద్ద ఎన్టీఆర్ అభిమాన సంఘం, తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, రామినేని రాజశేఖర్, కోనేరు సురేష్, పర్వతనేని సాంబశివరావు, ఆలపాటి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** ఎంపి కేశినేని కార్యాలయంలో ఎంపి కేశినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎస్ బేగ్, పెందుర్తి శ్రీనివాస్, సుకాసి కిరణ్ పాల్గొన్నారు. 40వ డివిజన్ అధ్యక్షుడు చినసుబ్బయ్య ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, అలుగండ్ల సుబ్బారెడ్డి, సితా చంద్రశేఖర్ పాల్గొన్నారు. 43, 44 డివిజన్ల అధ్యక్షులు దూది బ్రహ్మయ్య యాదవ్, బొడ్డుపల్లి శ్రీనివాసరావు నేతృత్వంలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయిలో జరిగిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పెద్ది రామారావు, మండల అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, మాజీ ఏఎంసి చైర్మన్ మల్లెల గాంధీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ జాతీయ కోశాధికారి, శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూలమాల వేసి నివాళులర్పించారు. పోచంపల్లి గ్రామంలో రాష్ట్ర గ్రివిన్స్ సెల్ సంఘం అధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాం ధనుంజయ, కట్టా నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.


ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్


రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గద్దె




నందిగామలో...


జగ్గయ్యపేటలో...


రెడ్డిగూడెంలో...


వీరులపాడులో...



## ఎస్ఐ, కానిస్టేబుల్ మోడల్ పరీక్ష విజయవంతం


**ప్రజాశక్తి-తిరువూరు:** డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పర్యవేక్షణలో బుధవారం విస్సన్నపేట కుమార్, తిరువూరు విన్నర్ కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్లలో నిర్వహించిన ఎస్ఐ, కానిస్టేబుల్ మోడల్ పరీక్షలు విజయవంతంగా జరిగినట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు తెలిపారు. మోడల్ పేపర్‌ను తిరువూరు మండల ప్రజా పరిషత్ అధికారి పి.వి.ఎస్.నాగేశ్వరరావు, కుమార్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అప్పికట్ల కుమార్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్.సత్యనారాయణ, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

**ప్రజాశక్తి-వత్సవాయి:** గ్రామాల్లో ఎయిడ్స్ నియంత్రణకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని సూపర్వైజర్ సుందర్‌రావు అన్నారు. మండలంలోని పొలంపల్లి గ్రామంలో మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ వారి సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి బీపీ, షుగర్, హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పి శివ రాధా, ఎఎన్ఎం రజనీ, హెల్త్ సూపర్వైజర్ యవహర్లాల్ పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో భూ సర్వే ప్రారంభం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించే విధంగా జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష పథకం ద్వారా భూముల రీ సర్వేకు శ్రీకారం చుట్టారని, దాదాపు వంద సంవత్సరాల తర్వాత సమగ్ర స్థాయిలో భూ సర్వే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, ఆర్డీవో రవీంద్ర, ఎమ్మార్వో నాగేశవరరావు, వసంతరావు పాల్గొన్నారు.




## గిడుగు రుద్రరాజు జయంతి

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఎపి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జయంతి వేడుకలు కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు బొర్రా కిరణ్, పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు, రాగాల రాము, పోతురాజు థామస్ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

**ప్రజాశక్తి-తిరువూరు:** మునుకుళ్ల గ్రామంలో మేలైన యాజమాన్య పద్ధతులపై పొలంబడి నిర్వహించినట్లు వ్యవసాయ అధికారిణి పి.పద్మ తెలిపారు. వరి పంటలో ఆకు ముడత, ఉల్లి కోడు పురుగులకు సంబంధించి యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించామన్నారు. శత్రు మిత్ర పురుగుల నిష్పత్తిని బట్టి రైతు స్వయంగా నిర్ణయం తీసుకోవా ని పొలం పరిసరాల విశ్లేషణ ద్వారా చూపించారు. గట్లపై మిత్ర పురుగులను ఆకర్షించడానికి బంతి మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.కొండూరు ఎఓ షేక్ టిప్పుసుల్తాన్, జిపిపి క్లస్టర్ మాస్టర్ ట్రైనర్, క్లస్టర్ తనిఖీ ఆఫీసర్ ఎఓ సురేష్ పాల్గొన్నారు.



# టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**ప్రజాశక్తి-భవానీపురం**

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యాధరపురంలోని చెరువు సెంటర్‌లో బుధవారం టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు ఇవ్వకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లను విజయవాడ నగరంలో 20 వేల మందికి మంజూరు చేసినట్లు చెప్పి 11 వేల మందితో డిపాజిట్లు కట్టించుకున్నారని చెప్పారు. కొంత మంది వద్ద రూ.25 వేలు, మరికొంత మంది వద్ద రూ.50 వేలు కట్టించుకున్నారని తెలిపారు. ఇళ్లు కట్టింది కేవలం 6,756 మందికి మాత్రమేనన్నారు. వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు చంద్రబాబును, పవన్ కళ్యాణ్‌ను విమర్శించటానికి తప్ప పని చేయడంలో శ్రద్ధ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్, విజయవాడ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు. కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న ఉద్యమాల కోసం బెజవాడ రాజరావు హైస్కూల్ కరస్పాండెంట్ రూ.5 వేలు విరాళాన్ని చెక్కు రూపంలో రామకృష్ణకు అందజేశారు. ఆయన వెంట స్కూల్ కమిటీ ప్రధాన కార్యదర్శి బెజవాడ శ్యామ్‌ప్రకాష్ ఉన్నారు.

## భూసేకరణను వేగవంతం చేయాలి : జెసి


**ప్రజాశక్తి-జగ్గయ్యపేట, వత్సవాయి:** జిల్లాలో పలు అభివద్ధి ప్రాజెక్టులకు చేపడుతున్న భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేటలో జాతీయ రహదారి అప్రోచ్ రోడ్ లో అవసరమైన కల్వర్టు నిర్మాణానికి భూసేకరణ, వత్సవాయి మండలం మంగోల్లు గ్రామంలో పోరంబోకు ఆక్రమణలను క్రమబద్ధీకరించే ప్రతిపాదనలు, భూమి మార్పిడి ప్రతిపాదనలకు సంబంధించి జెసి బుధవారం రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు వద్ద ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు రెండు ఎకరాల భూమి అవసరం ఉందని, అదేవిధంగా షేర్ మహమ్మద్ పేటలో జాతీయ రహదారి అప్రోచ్ రోడ్ లో కల్వర్టు నిర్మాణానికి చేపడుతున్న భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. వత్సవాయి మండలం మంగోల్లు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు నమోదు, మూమెంట్ రిజిస్టర్‌లను జెసి పరిశీలించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ వెంట జగ్గయ్యపేట, వత్సవాయి తహసిల్దార్లు నాగేశ్వరరావు, వైకుంఠరావు ఎండిఓ ప్రసాద్, పంచాయతీరాజ్, హౌసింగ్ డిఇలు, ఏఇలు ఉన్నారు.


వత్సవాయిలో భూములను పరిశీలిస్తున్న జెసి

# పలుచోట్ల ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

**మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు (ఎన్‌టిఆర్) 27వ వర్థంతి కార్యక్రమాలు కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం జరిగాయి. గన్నవరం :** స్థానిక టిడిపి కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని, అన్నదానాన్ని ఎమ్మెల్సీ, గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బచ్చుల అర్జునుడు ప్రారంభించి మాట్లాడారు. తెలుగు సినీరంగంలోనూ, రాజకీయ ప్రస్థానంలోనూ ఒక చక్రవర్తిగా ఎన్టీఆర్ వెలుగొందారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ కార్యాలయంలో ఎన్‌టిఆర్, వైఎస్సార్ చిత్రపటానికి జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి



మచిలీపట్నంలో



ఉంగుటూరులో



ఘంటసాలలో

పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైసిపి మండల అధ్యక్షులు పడమట సురేష్, జిల్లా వైసిపి నాయకులు మేచినేని బాబు, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు అబ్దుల్ కలాంలు ఎన్‌టిఆర్ తెలుగుజాతికి చేసిన సేవలను కొనియాడారు. వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** మండలంలోని తేలప్రోలులోని టిడిపి ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తేలప్రోలు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు గుడ్డేటి శ్యామసుందర్ ,పార్లమెంటరీ రైతు నాయకుడు దొడ్ల కుమార్, ఉంగుటూరు మండల 11వ నంబర్ క్లస్టర్ నాయకురాలు ఆరుమళ్ళ సుధారాణి, సురేష్ పాల్గొన్నారు. అనంతరం పొట్టిపాడు, పొణుకుమాడులో జరిగిన కార్యక్రమంలో ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **మోపిదేవి :** స్థానిక ప్రధాన సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ ఆర్థిక సాయంతో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. మండల టిడిపి అధ్యక్షులు నడకుదిటి జనార్ధనరావు, ఎంపీపీ రావి దుర్గా వాణి, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, విస్సంశెట్టి రాజా, కొల్లి మురళి, మాజీ ఎంపీపీలు జయలక్ష్మి, , ఏసుబాబు, నాయకులు జానకిరాంబాబు, రామకృష్ణ, జగదీష్, శివరామకృష్ణ పాల్గొన్నారు. **బంటుమిల్లి :** స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు, ప్రభుత్వ వైద్య శాలలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. టీడీపీ ఇన్‌ఛార్జి కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్, మండల అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బొల్లా వెంకన్న, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ధన శ్రీరామ మూర్తి, పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు ఇల్లూరి లీలాకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు జంపాని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వలో టిడిపి మండల అధ్యక్షులు మండవ శ్రీ కృష్ణ ,గ్రామ పార్టీ అధ్యక్షులు ఈడే నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆయా గ్రామ పార్టీ అధ్యక్షుల నేతత్వంలో వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.అవనిగడ్డ : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి వెంకట్రామ్, యాసం చిట్టిబాబు, ఘంటసాల రాజమోహనరావు, మత్తి శ్రీనివాసరావు, తలశిల స్వర్ణలత, బండి నాగ వెంకట కనకదుర్గ, బండి రాఘవ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, కర్ర సుధాకర్, మాచవరపు ఆదినారాయణ, విశ్వనాథపల్లి పాప, షేక్ బాబావలి, బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు. **కలక్టరేట్ (కృష్ణా) :** స్థానిక బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి గజమాల వేసి టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నివాళు లర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ మాట్లాడారు. గోపిచంద్, కొనకళ్ల బుల్లయ్య, గోపు సత్యనారాయణ, బాబా ప్రసాద్, కుంచె నాని, ఇలియాస్ పాషా, కార్యదర్శి వెంకన్న, కాగిత వెంకటేశ్వరరావు, లంకె నారాయణ ప్రసాద్, మరకని పరబ్రహ్మము, బొడ్డు నాగరాజు, సమత కీర్తి, అక్కుమహాంతి రాజ, రాళ్లకొట్టు రాము, దేవరపల్లి అనిత, దిధకుంట సుధాకర్, కొక్కిలిగడ్డ రమేష్, కాగిత గోపాల్ రావు, లంకిశెట్టి నీరజ, పాలపర్తి పద్మ, నాంచారయ్య, గోపాల్ రావు, గుండుపాలెం బసయ్య, చిన్ని, నీలం రామకష్ణ, , దిలీప్, బత్తిన దాసు, లంకె శేషగిరి, బొడ్డు శ్రీను,, శ్రీదేవి, పాపాయమ్మ, అక్బర్ అలీ, వాసు, వేణు, రమేష్, ఈమని నారాయణ, గోకుల్ శివ, సలీమ్, బాజి, అలీ, భాగ్యరావు, ఉకంటి రాంబాబు, భూపతి నరసింహారావు, త్రిపుర, లాటిఫున్నిసా పాల్గొన్నారు. పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో అన్నదానం నిర్వహించారు. **పెదపారుపూడి :** మండలంలోని దోసపాడు, యలమర్రు, పెదపారుపూడిలో టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), మండల కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, జి.శ్రీనివాసరావు, స్వామి, సర్పంచ్ సజ్జా శివకుమార్, పూనుకొల్లు శివరామకృష్ణ ప్రసాద్, చెరుకూరి విజయ్ కుమార్, పాలడుగుల గణేష్, కలపాల కిషోర్ పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఉయ్యూరు సెంటర్లో జంపాన గురునాథం,వెనిగళ్ళ కుటుంబరావు, పంద్ర చిరంజీవి, బూరెల నరేష్ నివాళులర్పించారు. **ఘంటసాల :** మండలంలోని పాపవినాశనంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, నియోజకవర్ల ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, మాజీ పీఏసీఎస్ అధ్యకులు అత్తులూరి గోపిచంద్, శ్రీకాకుళం ఎంపిటిసి సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), టీడీపీ నేతలు కుంపటి చిట్టిబాబు, సుంకర వీరయ్య చౌదరి, దోనేపూడి ప్రభాకరరావు, బోయిన మహి, కొమ్ము సుందరరావు, ఈడ్పుగంటి పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పమిడిముక్కల : మండలంలోని కృష్ణాపురం, కపిలేశ్వరపురం, లంకపల్లి, పమిడిముక్కలలో టిడిపి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ మోటూరు వెంకటసుబ్బయ్య, రాఘవులు, యార్లగడ్డ సాంబశివరావు పద్యాలు పాల్గొన్నారు.

## దివి ఎఎంసి చైర్మన్‌గా వీరవెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ, నాగాయలంక



దివి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కోడూరు మండలం పిట్టల్లంకకు చెందిన కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు అగ్రికల్చర్ అండ్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజివ్ బౌదరి నుంచి ఉత్తర్వులు అందాయి. గౌరవ చైర్మన్‌గా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, వైస్ చైర్మన్‌గా నాగాయలంక మండలం పర్రచిరవ శివారు పెద గౌడపాలేనికి చెందిన పరిశె ఏసయ్య, సభ్యులుగా 17 మందిని నియమితులయ్యారు. నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, వైసిపి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకుడు కడవకొల్లు నరసింహారావు, అవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు. బుధవారం అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు నియామక పత్రాలు అందజేసినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కే రోజాకు ధన్యవాదాలు తెలిపారు.

## 20లోగా గృహ సారుధుల నియామకం : వైసిపి

ప్రజాశక్తి-గన్నవరం

దేశంలోనే కనీవినీ ఎరగని స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కీర్తిశేషులు వై.ఎస్.ఆర్ బాటలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు గృహ సారథుల నియామక ప్రక్రియను ఈనెల 20లోగా పూర్తి చేయాల్సిందిగా గన్నవరం నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసిపి అధ్యక్షులు, కన్వీనర్లు పిలుపునిచ్చారు. ప్రతి 50 గృహాలకు ఇద్దరు గృహ సారథులను (ఒక మహిళ, ఒక పురుషుడు) నియమించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. గ్రామ వాలంటీర్లకు తోడుగా స్వచ్ఛందంగా సేవలందించే షరతుపై గృహ సారథుల నియామకం జరగనుందని వివరించారు. నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలపరిధిలో ప్రతి వాలంటీర్‌కు తోడుగా గృహ సారథుల నియామకానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి గన్నవరం మండల నాయకులు కాసరనేని గోపాలరావు, కైలే శివకుమార్, పడమట సురేష్, బాపులపాడు నాయకులు అవిర్నేని శేషగిరిరావు, ఉంగుటూరు మండల నాయకులు వింతా శంకరరెడ్డి, అన్ని మండలాల ముఖ్య నాయకులు, గ్రామపార్టీ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సహకార సంఘాల అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బండి రామకృష్ణ ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని నూరినగర్‌కు చెందిన షేక్ కరీం కుటుంబానికి ముస్లిం మైనార్టీ హక్కుల వేదిక, మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో రూ.6000తోపాటు బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడు కరీంకు ఇటీవల కాలికి గాయమైందని పేర్కొన్నారు. గాయం తగ్గకపోగా కాలు మొత్తం సోకి నడవలేని పరిస్థితి ఏర్పడి మంచానికే పరిమితం అవడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ హక్కుల వేదిక అధ్యక్షుడు సిద్ధిక్, జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, నెలకుర్రు సర్పంచ్ బొమ్మసాని నరేష్, మైఖేల్ పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న బండి రామకృష్ణ

## ఏక వినియోగ ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

ప్రజాశక్తి-కలెక్టరేట్

తక్కువ వినియోగ యోగ్యత, అధిక పర్యావరణ ప్రతికూల స్వభావం కలిగిన ఏక వినియోగ ప్లాస్టిక్ ను క్రమక్రమంగా వినియోగం నుంచి తొలగించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాఫ ప్రకటించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ చాంబర్లో జరిగిన కాలుష్య నియంత్రణ మండలి సమావేశంలో కలెక్టర్ పాల్గొని జిల్లా ప్రజలు కాలుష్యానికి గురికాకుండా తీసుకోవాల్సిన చర్యల పై కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్, స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ సమీర్ శర్మ జిల్లాలో పర్యటించనున్నారన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ప్రత్యేక ప్రిపరేటరీ మీటింగ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను సేకరించకుండా వదిలివేసే పర్యావరణానికి తీవ్రమైన ముప్పుగా మారిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 26 నుంచి ఫ్లెక్సీల ముద్రణ నిషేధం అమలు కానుందన్నారు. జిల్లాలోని వివిధ పంచాయతీలలో ఇంటింటికి చెత్త సేకరణ అంశం మీద నోట్స్ సిద్ధం చేసుకుని సంబంధిత ఫోటోలు వీడియో క్లిప్పింగ్స్ తో సంసిద్ధులై ఉండాలని డిపిఓ నాగేశ్వర్ నాయక్‌కు కలెక్టర్ ఆదేశించారు.కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఇఇ టి.ప్రసాదరావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వెంకట్రావు, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, పెడన మున్సిపల్ కమిషనర్ అంజయ్య, గుడివాడ పెనమలూరు, తాడిగడప మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని ఉప్పలపాటి శ్రీనివాసరావు, ఈశ్వరమ్మలకు చెందిన పూరిల్లు మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిబూడిదయ్యింది. బాధిత కుటుంబ సభ్యులు నిరాశ్రయులై కట్టుబట్టలతో మిగిలిచారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోడూరు మండలం శాఖ వారు తక్షణ సహాయంగా అగ్ని ప్రమాద బాధితులకు 26 కిలోల బియ్యం బస్తా, కూరగాయలు, కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ శాఖ వారు అందించిన వంట సామాగ్రి, ఇంటిపైన కప్పుకోవడానికి పట్టా అందించారు. ఈకార్యక్రమంలో కోడూరు మండలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ జీవిత కాల సభ్యులు జొన్నా రవిశంకర్, వేణు, కొండవీటి సురేష్, కంచర్లపల్లి నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.




నిత్యావసర సరుకులు అందజేస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు



కలెక్టర్ ఢిల్లీరావుకు లక్ష రూపాయల చెక్కును అందిస్తున్న అపర్ణ ఎంటర్‌ప్రైజస్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు

# పాఠశాలల అభివృద్ధికి ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం అభినందనీయం

## ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**ప్రజాశక్తి - విజయవాడ**

పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తోడుగా ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. ఏ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గురుకుల పాఠశాల భోజనశాల అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ (సిఎస్ఆర్)లో భాగంగా అపర్ణ ఎంటర్‌ప్రైజస్ లిమిటెడ్ సంస్థ అందించిన లక్ష రూపాయల విరాళ చెక్‌ను బుధవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును సంస్థ ప్రతినిధులు కలిసి అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధిలో భాగంగా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీగోడల నిర్మాణం, పెయింటింగ్, గ్రీన్ చాక్‌బోర్డ్ ఏర్పాటు, ఫ్యాన్లు, రక్షిత తాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణలు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో అమలు చేసేలా ఆసక్తి కనపరుస్తున్నాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చర్యలకు ప్రైవేటు సంస్థలు స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యం తోడైతే విద్యా రంగం మరింత అభివృద్ధిపథంలో పయనిస్తోందన్నారు. భోజనశాల షెడ్డు నిర్మాణానికి సహకరించాలని అధికారులు అపర్ణ ఎంటర్ ప్రైజస్ లిమిటెడ్ సంస్థ దృష్టికి తీసుకురాగా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ ఫండ్ నుండి లక్ష రూపాయలు విరాళాన్ని ఆ సంస్థ అందజేయడం పట్ల అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సంస్థలు విద్యా రంగ అభివృద్ధికి సహకరించేందుకు దాతలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు విజ్ఞప్తి చేశారు. విరాళ చెక్కు అందించిన వారిలో అపర్ణ ఎంటర్ ప్రైజస్ లిమిటెడ్ సంస్థ మేనేజర్ (లైజనింగ్) డి.శ్రీనివాస్, కంభంపాడు విటిరో టైల్స్, మైన్ ఇన్‌చార్జి కె. విశ్వనాదం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ టి. ప్రసాద్‌రావు ఉన్నారు.

# ఉర్దూ కవి అబ్దుల్ రహమాన్ కన్నుమూత

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

బహు భాషా పండితుడు, కవి, రచయిత ముహమ్మద్ అబ్దుల్ రహమాన్ బుధవారం తెల్లవారుజామున విజయవాడలోని తన స్వగహంలో కన్ను మూశారు. ఆయన ఉర్దూ సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించేవారు. హిందీ పండితుడైన రహెమాన్ ఉర్దూ వచన కవిత్వంపై ఎక్కువగా మక్కువ చూపేవారు. తెలుగేతర, తెలుగు రచయితల అసోసియేషన్ ఏర్పాటుకు ప్రయత్నించారు. అయితే అది సఫలం కాలేదు.






రోహిత్‌కు నివాళులర్పిస్తున్న కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్, దళిత సంఘాల నేతలు

# వేముల రోహిత్‌ది కాషాయి మూకల హత్యే

## వర్ధంతిలో కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్ నేతలు

**ప్రజాశక్తి - విజయవాడ :** దళిత, గిరిజన, వెనుకబడిన, మైనార్టీ ప్రజలు స్వేచ్ఛగా రాజ్యాంగ హక్కులను వినియోగించు కోనివ్వకుండా కాషాయి మూకలు అడ్డుకుంటున్నాయని కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్, దళిత సంఘాల నేతలు విమర్శించారు. మతోన్మాదుల వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న వేముల రోహిత్ 7వ వర్ధంతి సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు ఆయనకు ఆయా సంఘాల నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ రోహిత్ మృతి కాషాయి మూకల హత్యగా భావించాల్సి ఉంటుందన్నారు. దళితులు, గిరిజనులు, పేదలు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుతూ విద్యావంతులుగా ఎదగడాన్ని ఓర్చుకోలేని విహెచ్‌పి, బజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ వంటి మతోన్మాద సంస్థలు ఆయా సమాజిక తరగతులకు చెందిన విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. విశ్వవిద్యాలయాల్లో ఎస్‌సి, ఎస్‌టిలు స్వేచ్ఛగా ఉన్నత విద్యనభ్యసించాలంటే మనువాదులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్నతమైన హక్కులను దిగువ తరగతి విద్యార్థినీ విద్యార్థులు పొందటం ఓర్వలేకే వేముల రోహిత్ చనిపోయేలా మానసిక ఒత్తుళ్లకు గురిచేశారన్నారు. ఈ మనువాదాన్ని, మూఢవిశ్వాసాలను ప్రశ్నించకుండా విద్యావిధానంలో కూడా మార్పులు తీసుకొస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజు, రాష్ట్ర నాయకులు సిహెచ్.శ్రీనివాస్, జిల్లా నాయకులు కర్రె మోజెస్, తాళ్లూరు నరసింహారావు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బుట్టి రాయప్ప, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎస్.పేరయ్య, రెల్లి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు శీలంశెట్టి నాగేంద్రరావు, దళిత జాగతి సేన జిల్లా అధ్యక్షులు కె.గణేష్, విద్యార్థి సంఘం నాయకులు ఎస్.సాయి, కెవిపిసిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పరిశపోగు రాజేష్ పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్

## ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

**ప్రజాశక్తి - విజయవాడ :** స్థానిక పరిశ్రమల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న స్కిల్ హబ్స్‌లో ఈ మాసాంతానికి శిక్షణ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికంగానే నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న స్కిల్ హబ్స్ ఏర్పాటుపై బుధవారం స్థానిక పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పరిశ్రమలశాఖ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్‌తో కలెక్టర్ ఢిల్లీరావు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ అంతకన్నా తక్కువ చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రతీ నియోజకవర్గంలో ప్రభుత్వ కళాశాలలో ఒక స్కిల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో స్కిల్ హబ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. వీటిలో భాగంగా ఇప్పటికే విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ప్రారంభమైనదని, మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో స్కిల్ హబ్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, ప్యాకల్టీ, ఆయా రంగాలలో ఇవ్వాల్సిన శిక్షణకు అవసరమైన నిరుద్యోగ యువత గుర్తింపు ప్రక్రియలను ఈ మాసంతానికి పూర్తి చేసి, శిక్షణ ప్రారంభించాలని కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించే విధంగా కోర్సులను తీర్చిదిద్దాలన్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో స్కిల్ హబ్స్‌లకు ఐటిఐ, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ చర్యలు తీసుకోవాలన్నారు. శిక్షణ పూర్తయిన వెంటనే ఆయా సంస్థలే ఉపాధి కల్పించేలా సమన్వయం చేసుకోవాలన్నారు. శిక్షణ ఇచ్చే హబ్‌లలో విశాలమైన క్లాసు రూమ్, ల్యాబ్‌లు, మరుగుదొడ్లు, ఆడియో విజువల్ ఎక్విప్మెంట్ స్త్రీ, పురుషులకు విడివిడిగా రెస్ట్ రూములు ఉండాలన్నారు. ఆయా కోర్సుల్లో శిక్షణ ఇచ్చే ట్రైనర్స్‌తో సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ ముఖాముఖి నిర్వహించుకోవాలన్నారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళాలలో ఎంపిక కాని వారిని, పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివి మానివేసిన వారిని గుర్తించాలని అన్నారు. శిక్షణ అనంతరం తక్షణమే ఉద్యోగాలు లభించేలా ప్లేస్మెంట్ చూపాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్న విలేజ్ సెక్రటరీల సేవలను వినియోగించుకోవాలన్నారు.

---

**IN THE COURT OF THE I ADDL.JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA**
**OS 297/2021**

Between:-
Lankapalli Srinu .... Plaintiff
and
Alla. Chinna Rao, S/o Sanyasirao, Hindu, aged about 28 years, R/o, D.No: 70-6-9, Pamulavari Bazar, Patamata, Vijayawada-10, .... Defendant

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనని కారణంగా కోర్టు వారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది.07-02-2023, వ తేదిన ఉదయం 10.30ని॥లకు ప్రతివాది స్వయంగా గాని అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెల్పుకోనవలెను లేని యెడల దావాను మీ పరోక్షమున తీర్మనించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

విజయవాడ **సం॥ కొఠారి శ్రీనివాసరావు**
10-01-2023 **వాది తరుపు అడ్వకేటు**

---

**మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు**
**SOP NO: 25/22**

Between
1. Mathi Veeraju and 3 others
2. Mathi. Naga Raju
3. Dasari Mangamani
4. Medisetti Suryavathi ......Petitioners
and
Sri Durga Malleswara Swamy Varla Devasthanam, Rep by its EO ....Respondent

పైదావాలో మతి రాంబాబు దేవస్థానమునకు వెజిటేబుల్స్ మరియు ఫ్రూట్స్ వగైర సప్లయ్ చేసినందున వాటి యొక్క బిల్స్ రాంబాబునకు రావలసియున్నది. రాంబాబు గారు ది:18-10-2019 వ తేదిన "INTESTATE గా చనిపోయియున్నారు" రాంబాబు గారికి వివాహము అయివుండలేదు. కావున వారికి రెస్పాండెంట్ వద్ద నుండి రావలసిన బిల్లులు వసూలు చేసుకొనుటకుగాను వారి యొక్క వారసులమైన 1. మతి వీరరాజు (తండ్రి) 2. మతి నాగరాజు (తమ్ముడు) దాసరి మంగమణి మరియు మేడిశెట్టి సూర్యవతి (సిస్టర్స్) అను మేము దావాను దాఖలు చేసియున్నాము. మతిరాంబాబునకు మా నలుగురము వారసలమై యున్నాము. కావున రెస్పాండెంట్ దేవస్థానము నుండి ఈ దావా సొమ్ము రావలసియున్నది ఈ దావా సొమ్మును మాలో 2వ వారైన మతి నాగరాజుకు ఇచ్చినచో మాకు అనగా 1,3,4 వారకు ఎటువంటి అభ్యంతరములు పెట్టగల వారముకాము మరియు దేవస్థానము నుండి మేము సొమ్ము తీసుకొనుటకు ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ది:8-2-2023 తేదిన ఉదయం 10.30ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనవలయును లేని ఎడల తమ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.

విజయవాడ
7-01-2023

**ఇట్లు**
**పిటిషనర్ తరుపు న్యాయవాది**
**పి.నాగఫణి కళ్యాణ్ తిలక్**
**అడ్వకేటు**
**డోర్.నెం.29-1-12, శేషాద్రి శాస్త్రి స్ట్రీట్, గవర్నర్‌పేట, విజయవాడ-2.**

---

**మహారాజశ్రీ మోటారు వాహనాల ప్రమాద నష్ట పరిహార ట్రిబ్యునల్ / జిల్లా జడ్జి కోర్టు**
**ఎట్ : సూర్యాపేట సమక్షములో**
**IA.NO.907/2022**
**in**
**M.V.OP.NO.272/2016**

బిట్వీన్ :
తూములూరి నవీన్
.... పిటీషనర్/ పిటిషనర్

మరియు

1. జోగి శ్రీను
2. కిలారి ఉమా వాణి
3. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, అధీకృత అధికారి

...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్ నెం.1నుండి 3.

టు,
శ్రీమతి కిలారి ఉమా వాణి భర్త: సీతారామయ్య, ( రెస్పాండెంట్ నెం.2) మేజరు, మిల్క్ వ్యాన్ నెంబర్: ఏపీ 16-టియూ-3461, యజమాని, కేరాఫ్ : మోడల్ డైరీ, నిడమానూరు, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా,ఆంధ్రప్రదేశ్ పిన్:521108.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన ఐ.ఏ/కేసు, 907/2022 ఇన్ ఎం.వి. ఓ.పి.నెం.272/2016లో మీ హాజరుకై తేది:02-02-2023 నాడు ఉదయం గం॥ 10:30ని॥లకు పైన తెలిపిన గౌరవ ట్రిబ్యునల్ / కోర్టువారి సమక్షంలో వాయిదా కలదు. కావునా మీరు వ్యక్తిగతముగా కానీ లేక న్యాయవాది ద్వారా హాజరై మీ అభ్యంతరాలు / ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనచో తదుపరి చర్యలు గౌరవ ట్రిబ్యునల్ వారు చట్టప్రకారముగా చేపట్టుదురు.

(ట్రిబ్యునల్ వారి అనుమతితో)

ఇట్లు
**తూములూరి సీతారామరాజు**
బి.కాం, ఎల్ఎల్‌బి
న్యాయవాది, కోదాడ.
సూర్యాపేట జిల్లా,
తెలంగాణ,92901 47373

తేది:
సూర్యాపేట

---

**మహారాజశ్రీ మోటారు వాహనాల ప్రమాద నష్ట పరిహార ట్రిబ్యునల్ / జిల్లా జడ్జి కోర్టు**
**ఎట్ : సూర్యాపేట సమక్షములో**
**IA.NO.908/2022**
**in**
**M.V.OP.NO.272/2016**

బిట్వీన్ :-
తూములూరి నవీన్
.... పిటీషనర్/ పిటిషనర్

మరియు

1. జోగి శ్రీను
2. కిలారి ఉమా వాణి
3. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, అధీకృత అధికారి

...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్ నెం.1నుండి 3.

టు,
శ్రీమతి కిలారి ఉమా వాణి భర్త: సీతారామయ్య, ( రెస్పాండెంట్ నెం.2) మేజరు, మిల్క్ వ్యాన్ నెంబర్: ఏపీ 16-టియూ-3461, యజమాని, కేరాఫ్ : మోడల్ డైరీ, నిడమానూరు, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా,ఆంధ్రప్రదేశ్ పిన్:521108.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన ఐ.ఏ/కేసు, 908/2022 ఇన్ ఎం.వి. ఓ.పి.నెం.272/2016లో మీ హాజరుకై తేది:02-02-2023 నాడు ఉదయం గం॥ 10-30ని॥లకు పైన తెలిపిన గౌరవ ట్రిబ్యునల్ /కోర్టువారి సమక్షంలో వాయిదా కలదు. కావునా మీరు వ్యక్తిగతముగా కానీ లేక న్యాయవాది ద్వారా హాజురై మీ అభ్యంతరాలు / ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచో తదుపరి చర్యలు గౌరవ ట్రిబ్యునల్ వారు చట్టప్రకారముగా చేపట్టుదురు.

(ట్రిబ్యునల్ వారి అనుమతితో)

ఇట్లు
**తూములూరి సీతారామరాజు**
బి.కాం, ఎల్ఎల్‌బి
న్యాయవాది, కోదాడ.
సూర్యాపేట జిల్లా,
తెలంగాణ,92901 47373

తేది:
సూర్యాపేట

---

# గ్రామపంచాయతీ కార్యాలయము, గూడవల్లి

ఆర్.ఓ.సి. నెం. **87/2023,** తేది : **18-01-2023**

## టెండరు నోటీసు

ఎన్‌టిఆర్‌జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గూడవల్లి గ్రామపంచాయతీ నందు ఈ దిగువ తెలిపిన పనులు వ్యక్తిగత కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు గూడవల్లి గ్రామపంచాయతీ కార్యాలయము నందు ది. 24-01-2023 ఉదయం 11-00 గం.ల నుండి 11-30 గం.ల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు గం॥ 12-00 లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు పంచాయతీ కార్యదర్శి గారిచేగానీ, వారిచే అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును.

| వ.నెం. | పనిపేరు | కాలము | టెండరు దరఖాస్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్య పనులు నిర్వహణ-29 | 1-4-2023 నుండి 31-03-2024 వరకు | ఒక్కొక్కరికి రూ.200 చొప్పున |
| 2. | నీటి సరఫరా నిర్వహణ-3 | 1-4-2023 నుండి 31-03-2024 వరకు | |
| 3. | వీధి దీపాల నిర్వహణ-2 | 1-4-2023 నుండి 31-03-2024 వరకు | |

**గమనిక :** 1) స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అనుభవము కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.
3) ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకోవచ్చును.

**సం/- శ్రీమతి కె.సముద్రవేణి,**
**సర్పంచ్,**
**గ్రామపంచాయతీ, గూడవల్లి.**

**సం/- పంచాయతీ కార్యదర్శి**
**గూడవల్లి గ్రామపంచాయతీ.**

## ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్**

స్థానిక మెయిన్ రోడ్డులోని భద్రాద్రి రామాలయం ధర్మకర్తల మండలి సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న చైర్మన్, పాలక మండలి సభ్యులు

ఆలయం పాలకమండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సభాధ్యక్షులు ధర్మారాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. బందరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ కగ్గా శ్రీనివాసరావు చైర్మన్, పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్‌గా అనుమకొండ శ్రీధర్, ధర్మకర్తల మండలి సభ్యులుగా వేప రామస్వామి, అశ్వధాటి పూర్ణచంద్రరావు, తాడివాక పద్మ, అలగల శెట్టి విజయ, కేతన బేబీ సరోజినీ, సోడాబత్తుల లలిత, దిట్టకవి బాలశేష కృష్ణమాచార్యులు (అర్చకులు) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి వైసిపి యువ నాయకులు పేర్ని కష్ణమూర్తి (కిట్టు), కార్యనిర్వహణ అధికారి గోవాడ వెంకట కృష్ణారావు, వైసిపి నాయకులు తదితరులు హాజరయ్యారు.

## డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు : ఎంపిపి

**ప్రజాశక్తి-బంటుమిల్లి**

బంటుమిల్లి మండలంలోని నాగేశ్వరావుపేట పంచాయతీలోని జానకిరాంపురంలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవటంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రవహిస్తోంది. దుర్వాసన భరించలేక స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చిన్నబాబుకి స్థానికులు తెలిపారు. డ్రెయినేజీని పరిశీలించిన డ్రైనేజీ ని పరిశీలించి దీనికి శాశ్వతమైన



మురుగునీటిని పరిశీలిస్తున్న ఎంపిపి పలివెల చిన్నబాబు

డ్రైనేజీని ఏర్పాటు చేద్దామని ప్రజలందరూ ఇబ్బందులు లేకుండా చూసుకుంటమే మా ప్రభుత్వం వైసిపి నిర్ణయమని మా మంత్రివర్యులు జోగి రమేష్ దష్టికి తీసుకువెళ్లి ఈ డ్రైనేజీ పరిశీలించి ఎస్టిమేషన్ ఏపిచ్చి శాశ్వత పరిష్కారం చేస్తారని చిన్నబాబు మాట్లాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు నాగేశ్వరావుపేట పంచాయతీ ఇంచార్జ యనుముల కొండ నాగేశ్వర్ పేట సచివాలయ సెక్రెటరీ ప్రసన్న లక్ష్మీనారాయణ పురం కన్వీనర్ పోలగానే వెంకటేశ్వరరావు జానకిరాంపురం కన్వీనర్ లక్క ప్రగడ మారుతి తోట లక్ష్మణరావు బొమ్మ కళ్యాణం కనకయ్య టేకు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా జగదీష్

**ప్రజాశక్తి-ఘంటసాల**

కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా అందె జగదీష్ నియమితులయ్యారు. బుధవారం ఘంటసాలలోని శ్రీ భద్రావతి సమేత భావనారుషి దేవాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు అందె జగదీష్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ బీసీలందరినీ ఒక్క తాటిపైకి తీసుకురాగల సత్తా ఉన్న అందె జగదీష్‌ను జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కేశన శంకరరావుకు, రాష్ట్ర నాయకత్వానికి అందే జగదీష్ కృతజ్ఞతలు తెలిపారు. తొలుత కేశన శంకరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం ద్వారకా శ్రీను, వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు మురాల వాసుదేవ, బీసీ సంఘ నేతలు భావనారుషి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.



అందే జగదీష్‌ను అభినందిస్తున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

## ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)**

ఉగాది నాటికి జగనన్న లేఅవుట్లలోని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్ నుంచి ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇళ్ల నిర్మాణాల పురోగతి ఆశాజనకంగా సాగుతోందన్నారు. జిల్లాకు నిర్దేశించిన 16,832 ఇళ్లను మార్చి 22 ఉగాది నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతానికి 24 వేల ఇళ్ల నిర్మాణాలు బేస్ మెంట్ పైస్థాయికి వచ్చాయన్నారు. అప్రోచ్ రోడ్లు, మెరక పనులు పూర్తయ్యి, ఇతర వసతులు ఉన్న లేఅవుట్లలో మరో 22 వేల గహాలు నిర్మించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇందుకు ఎంపీడీఓలు, ఏఈలు లబ్దిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. పెదపారుపూడి, ఉయ్యూరు, గుడివాడ, పెడన మండలాలు పురోగతిలో వెనుకబడి ఉన్నాయన్నారు. కారణాలను విశ్లేషించి రిపోర్టును సమర్పించాలని హౌసింగ్ ఇన్చార్జి పీడీ జివి. సూర్యనారాయణను ఆదేశించారు. కరగ్రహారం లేఅవుట్ లోని మెరక పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులను ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని, టెండర్లు ఖరారైన వాటికి పనులను పూర్తి చేయాలన్నారు. కొన్ని మండలాల్లో మాత్రమే ఈ-క్రాప్ నూరు శాతం నమోదు అయ్యిందని, మిగిలిన మండలాల్లో ఈ-క్రాప్ పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సమీర్ శర్మ జిల్లా పర్యటన నేపథ్యంలో సుస్థిర అభివద్ధి లక్ష్యాలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, సీపీఓ వై.శ్రీలత, డిపిఒ నాగేశ్వరనాయక్, డిఆర్డిఎ పీడీ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి మనోహరరావు, ఇతర అధికారులు కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ బస్సుయాత్రను విజయవంతం చేయాలి

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

ఈ నెలలో జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టనున్న బస్సు యాత్రను ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర మత్స్య శాఖ వికాస విభాగ చైర్మన్ బొమ్మిడి నాయకర్ పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డలో ఆ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు, దోపిడీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గం గెలిపించి పవన్ కళ్యాణ్ కు గిఫ్టుగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్‌ను ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడుతుండటం బాధాకరమన్నారు. మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, ఎమ్మెల్యే పేర్ని నాని పవన్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. పార్టీ సీనియర్ నాయకులు చిన్నగిరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి బాసు నాంచారయ్యనాయుడు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు గురువాక శేషు బాబు, మరే గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకర్

## రావి బాబూరావుకు కన్నీటి వీడ్కోలు

**ప్రజాశక్తి-చల్లపల్లి**

ఆదర్శ కమ్యూనిస్టు రావి బాబూరావు భౌతికకాయానికి బుధవారంనాడు మండల పరిధిలోని వక్కలగడ్డ గ్రామంలో కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు జరిగాయి. మంగళవారం ఆయన మరణించిన విషయం తెలిసిందే. అంతిమయాత్ర బుధవారం ఉదయం నిర్వహించారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, వైసిపి జిల్లా నాయకులు కడవకొల్లు నరసింహారావు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే వి వి ప్రసాద్, రాష్ట్ర నాయకురాలు అక్కినేని వనజ, విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, సిపిఐ కృష్ణాజిల్లా ఇన్చార్జి కార్యదర్శి టి.తాతయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు చంద్రానాయక్, హైదరాబాద్ సిటీ కార్యదర్శి హనుమానుల జగన్మోహన రావు, జి. ఓబులేసు, మల్లుపెద్ది రత్నకుమారి, దేవభక్తుని నిర్మల, వక్కలగడ్డ, చల్లపల్లి గ్రామ సర్పంచులు వల్లూరి ఉమా, పైడిపాముల కృష్ణకుమారి, సిపిఐ నాయకులు మాలెంపాటి కాంచనరావు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రామారావు, మల్లుపెద్ది జగన్మోహనరావు, మాలంపాటి కోటేశ్వరరావు, రావి ప్రభు ప్రసాద్, టిడిపి నాయకులు పరిసేమౌళి, గుత్తికొండ ప్రసాద్ వైసిపి నాయకుడు మోతూ్కరి ఏడుకొండలు, ఆర్టీసీ యూనియన్ నాయకులు కొండవీటి రాంప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. విజయవాడ ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది వక్కలగడ్డ చేరుకొని నేత్రాల నుంచి కార్నియాలను సేకరించారు.



అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు

## కానిస్టేబుల్ పరీక్షలకు పటిష్ట భద్రత : ఎస్‌పి

**మచిలీపట్నం అర్బన్:** కానిస్టేబుల్ పరీక్షలకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు కృష్ణాజిల్లా ఎస్పీ పి. జాషువా ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ (ఏపిఎస్‌ఎల్పిఆర్బి) నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో బుధవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. ఈ నెల 22 వ తేదీన జిల్లా వ్యాప్తంగా 27 పరీక్షా కేంద్రాల్లో 18,062 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అభ్యర్థులు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, విలువైన వస్తువులు పరీక్షా కేంద్రానికి తీసుకురాకూడదని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద నిర్దేశించిన పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని, మహిళా అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని విధులకు కేటాయించామని వివరించారు.

## ప్రతి కార్డుదారునికీ రేషన్ సరుకులందాలి : జెసి

**కలెక్టరేట్ (కృష్ణా) :** ప్రతి నెల మొదటి తేదీ నుండే జిల్లాలో ప్రతి కార్డుదారునికి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో స్పందన మీటింగ్ హాలులో జిల్లాలోని తహశీల్దార్లు, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ సరుకుల పంపిణీ, ధాన్యం సేకరణ, రీ సర్వే, లంక భూముల సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, డిఎస్ఒ వి.పార్వతి, ఆర్డీవోలు ఐ.కిషోర్ (బందరు), పద్మావతి (గుడివాడ), విజయ్ కుమార్ (ఉయ్యూరు), తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ఐవిఎం ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ

**చల్లపల్లి :** చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ దాతృత్వంతో 40 మంది పాస్టర్లకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం పురిటిగడ్డ ఐవిఎం హోమ్ లో బుధవారం పంపిణీ చేశారు. రూ.2:30 లక్షల విలువైన 40 సైకిళ్లను ఐవీఎం సురేష్ అందచేశారు. సైకిళ్లను అందుకున్న పాస్టర్లు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




సైకిళ్లు పంపిణీచేస్తున్న వేములపల్లి సురేష్

## 22న చేతివృత్తిదారుల జిల్లా సదస్సు

**గన్నవరం :** కృష్ణాజిల్లాలో చేనేత, కల్లుగీత, గొర్రెల, మేకల పెంపకందార్లు, కుమ్మరి, కమ్మరి, మేదర, మత్స్య, రజక, క్షౌర, వడ్రంగి, దర్జీ, స్వర్ణ, వడ్డెర, కలంకారీ చేతివృత్తుల జిల్లా సదస్సు ఈనెల 22న గుడివాడలోని సిఐటియు కార్యాలయంలో జరుగుతుందని ఎపి చేతి వృత్తిదారుల కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ కో కన్వీనర్ చిక్కవరపు వెంకట రెడ్డయ్య తెలిపారు. బుధవారం గన్నవరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం 56 రకాల చేతివృత్తిదారులకు అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, నిధులు విడుదల చేయకుండా విధి విధానాలు రూపొందించకుండా కేవలం కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లను నియమించి వారికి రాజకీయ ఉపాధి కల్పించి, వేతనాలు, అలవెన్సులు చెల్లిస్తూ బి.సి. తరగతులను తీవ్ర మోసం చేసిందన్నారు. రాష్ట్రబడ్జెట్లో కేటాయించిన నిధులను కూడా వృత్తిదారుల ప్రయోజనాలకు కేటాయించడం లేదని విమర్శించారు. 22న ఉదయం 11 గంటలకు జరిగే సదస్సుకు రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య హాజరవుతారని పేర్కొన్నారు.

## అత్యాచారం కేసులో పదేళ్ల జైలు

**మచిలీపట్నం అర్బన్ :** మహిళపై అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ కేసులో ముద్దాయికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ 10 వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్ట్ జడ్జి ఏ. నరసింహమూర్తి తీర్పు ఇచ్చారు. కేసు పూర్వాపరాలలోకి వెళితే బాధితురాలు మానసిక వికలాంగురాలు కావడంతో, తల్లి పనికి వెళ్లిన సమయంలో ఇంటి పక్కనే ఉంటున్న నిమ్మనబోయిన వెంకన్న (27) ఆమెపై అత్యాచారం చేసాడని 2016లో గుడివాడ రెండో పట్టణ పోలీస్ స్టేషనులో అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. ఏపిపి కె.చంద్రశేఖర్ రావు సాక్ష్యాలు సేకరణ, సాక్షులను విచారణ, వాదోపవాదాలు అనంతరం ముద్దాయిపై నేరం నిరూపణ అయ్యింది. దీంతో వెంకన్నకు జైలు శిక్ష ఖరారు చేశారు.



బస్సును ఆవిష్కరిస్తున్న సీనియర్ డ్రైవర్లు

## తొలితరం డెక్కన్ క్వీన్ బస్సు ఆవిష్కరణ

**ప్రజాశక్తి-విజయవాడ:** నిజాం స్టేట్ రైల్ అండ్ రోడ్డు ట్రాన్స్‌ఫోర్ట్ (ఎన్ఎస్ఆర్-ఆర్‌టిడి) సంస్థకు చెందిన తొలితరం అల్బియాన్ (డెక్కన్ క్వీన్) పాసింజర్ బస్సును సిటీ బస్ టెర్మినల్ వద్ద టిఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న, ఆర్టీసి ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు, విజయవాడ డిపోలో పని చేసి రిటైరైన్ ఇద్దరు సీనియర్ డ్రైవర్లు బుధవారం ఆవిష్కరించారు. అప్పటి వారి అనుభవాలను, ఈ బస్సు తాలూకా జ్ఞాపకాలను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉన్నతాధికారులు బస్సు లోపలి సీటింగ్ అమరికను, కిటికీ నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ విజయవాడ బస్‌స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణికులందరికీ ఈ పురాతన బస్సు కనబడేలా సిటీ పోర్టులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆనాటి నిజాం యువరాణి జహీరా బేగం ప్రయాణికుల కోసం ఈ బస్సును సొంత ఖర్చులతో కొనుగోలు చేయడం వల్ల ఆమె పేరులోని మొదటి అక్షరంని ఇప్పటికీ ప్రభుత్వ బస్సుల రిజిస్ట్రేషన్‌గా చేశారని తెలిపారు. ప్రద్యుమ్న మాట్లాడుతూ ఆర్టీసి తొలితరం బస్సును ఇప్పటి వారందరికీ తెలియజేసేలా ప్రదర్శనకు ఉంచడం కొనియాడదగినదని కితాబిచ్చారు.


## 22న యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం

**ప్రజాశక్తి-నందిగామ:** ఈ నెల 22వ తేదీన నందిగామలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో జరగనున్న యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం ఆహ్వానపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణతో సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యఅతిథిలుగా ఎంఎల్‌సిలు కెఎస్ లక్ష్మణరావు, మొండితోక అరుణ్‌కుమార్, నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహనరావు, డిఇఒ సివి రేణుక తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. తొలుత నందిగామలో నూతనంగా నిర్మించిన యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం భవనాన్ని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పిఎస్ హరనాథరెడ్డి, జిల్లా కౌన్సిలర్ కుంచం లక్ష్మీ నారాయణ, నాయకులు చిన్నం నరసింహారావు, వెంకటాద్రి, గంగరాజు, కామా ప్రభాకర్, జక్కనాచార్యులు, యలమందయ్య పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శ్రీకారం

**ప్రజాశక్తి-విజయవాడ:** తూర్పు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి ఆదిమూలపు సురేష్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ రూ.31 కోట్ల అంచనా విలువ కలిగిన పలు అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.



# 21న యుఎస్ఎ స్టడీ ఎక్స్‌పో

- అమెరికాకు చెందిన వర్సిటీ ప్రతినిధులు రాక
- స్పాట్ అడ్మిషన్‌కు అవకాశం
- ఎక్స్‌పోకు హాజరైన వారికి ఐఇఎల్‌టిఎస్‌లో ఉచిత శిక్షణ



**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** విదేశీ విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, విదేశాలలో ఉన్నత విద్యకు ఎటువంటి అవకాశాలు ఉన్నాయో వివరించేందుకు గ్లోబల్ ట్రీ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన 'యుఎస్ఎ స్టడీ ఎక్స్‌పో-2023' నిర్వహించనున్నట్లు గ్లోబల్ ట్రీ ఏరియా మేనేజర్ వై.ప్రశాంత్ తెలిపారు. లబ్బీపేటలోని సంస్థ కార్యాలయంలో స్టడీ ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. ఈసందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ అమెరికాలో విద్యను అభ్యసించేందుకు ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారన్నారు. నగరంలోని ఫార్చ్యున్ మురళీ హోటల్‌లో 21వ తేదీ ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్టడీ ఎక్స్‌పో ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ తరువాత మన రాష్ట్రం నుండి ఎక్కువ మంది ఇతర దేశాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. అయితే అమెరికాలో విద్యావిధానం ఉలా ఉంటుంది, అక్కడ అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు ఏయే విశ్వవిద్యాలయాలు అందిస్తున్నాయో తెలియచేసేందుకు అక్కడి వర్శిటీ ప్రతినిధులు వచ్చి వివరిస్తారన్నారు. అమెరికాకు చెందిన వంద విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఈ ఎక్స్‌పోలో పాల్గొననున్నారని తెలిపారు. ఉన్నత విద్యా కోర్సులను వివరించడంతో పాటు స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ వసతి సౌకర్యాలను కూడా వివరిస్తారన్నారు. అమెరికాలోని టాప్ వర్శిటీలైన సౌత్ ఫ్లోరిడా, డ్యూక్, వాషింగ్‌టన్ స్టేట్ వర్శిటీ, ప్యూర్‌డీ వర్శిట్య, కాన్‌కోర్డియా యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ మిసిసిపితో పాటు ప్రముఖ వంద వర్శిటీల ప్రతినిధులు రానున్నారని తెలిపారు. ఈస్టడీ ఎక్స్‌పోలో అమెరికా వర్శిటీలో స్పాట్ అడ్మిషన్ తీసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. అలాగే స్టడీ ఎక్స్‌పోకు హాజరైన ప్రతిఒక్కరికీ ఉచితంగా 'ఐఇఎల్‌టిఎస్' కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 9100121527 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## అవగాహనతోనే ప్రమాదాల నివారణ : డిటిసి




**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** కనీస జాగ్రత్తలతో, అవగాహనతో రహదారి ప్రమాదాలను నివారించవచ్చని డిటిసి పురేంద్ర అన్నారు. బుధవారం విజయవాడలోని కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో 33వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరో ముఖ్యఅతిథి విజయవాడ అడిషనల్ డిప్యూటీ పోలీసు కమిషనర్ (ట్రాఫిక్) పి.సర్కార్ మాట్లాడుతూ రోడ్డు మీద వాహనం నడిపే వారు ప్రాణం విలువను గుర్తించి వాహనం నడపాలని, రోడ్డు ప్రమాదాల్లో జిల్లా పదో స్థానంలో ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణస్వామి మాట్లాడుతూ జాతీయ రోడ్డుభద్రతా వారోత్సవాల్లో 1993 నుండి ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ భాగస్వామ్యం వహిస్తూ పెద్దఎత్తున ప్రచారం, అవగాహన కల్పిస్తూ వస్తోందన్నారు. అందుకుగాను 2001లో నేషనల్ రోడ్ సేఫ్టీ అవార్డు, 2003లో అంతర్జాతీయ రహదారి భద్రతా పురస్కారం తమ సంఘం అందుకుందన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కోసం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి గోపిశెట్టి వీర వెంకయ్య, ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## 24 వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు

**ప్రజాశక్తి-నందిగామ:** ఈ నెల 18 నుండి 24వ తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రోడ్డు భద్రతా వారోత్సవాలను జయప్రదం చేయాలని నందిగామ మోటారు వెహికల్ బ్రేక్ ఇన్స్పెక్టరు రాజు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం నందిగామ గాంధీ సెంటర్లో ప్రజలను చైతన్యవంతం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆటో డ్రైవర్లు,ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ నెల 18వ తేదీన విజయవాడ సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా, నందిగామ ఎసిపి జి.నాగేశ్వరరెడ్డి, నందిగామ ఆర్డిఓ పద్మలు ముఖ్య అతిధిగా పాల్గొని రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ సిఐ కె సతీష్, ఎస్ఐ పండుదొర పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఆర్‌టిఒ, పోలీసు అధికారులు



## లోకేష్‌ను కలిసిన రామయ్య

**ప్రజాశక్తి-భవానీపురం:** టిడిపి ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్‌ని ఎన్టీఆర్ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, ఆయన సతీమణి వెంకట రమణి బుధవారం వారి స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌ను శాలువాతో సత్కరించారు. త్వరలో నారా లోకేష్ చేపడుతున్న యువగళం కార్యక్రమం విజయవంతంగా జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మహిళా కార్యదర్శి అందే మేరీ, 42వ డివిజన్ తెలుగు మహిళ అధ్యక్షురాలు స్రవంతి పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కు నివాళి

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్‌టిఆర్ అని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నాయకులు బుద్ధా వెంకన్న, మైనార్టీ నాయకులు నాగుల్ మీరా, కేశినేని చిన్ని అన్నారు. బుధవారం బుద్ధా వెంకన్న కార్యాలయంలో ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బుద్ధా వెంకన్న మాట్లాడుతూ గత రెండు రోజులుగా కేశినేని నాని ఎవరి గురించి మాట్లాడుతున్నారో ఆయనే చెప్పాలన్నారు. తన పేరు ప్రస్తావించకుండా మాట్లాడినవి తనను ఉద్దేశించినవే అని తాను అనుకోవడం లేదన్నారు. తనకు, కేశినేని నానికి కార్పొరేషన్ ఎన్నికల సమయంలో చిన్న భేదాభిప్రాయాలు తప్ప వ్యక్తిగత కక్షలు లేవన్నారు. పార్టీలో ప్రక్షాళన జరగాలనే నాని వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తానని తెలిపారు. చంద్రబాబుదే తుది నిర్ణయమని, కేశినేని నానికి సీటు ఇచ్చినా పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.




# ఎర్రజెండా బాటలో నడిచిన కమలమ్మ



**ప్రజాశక్తి-గన్నవరం:** సిపిఎం సీనియర్ నాయకులు కామినేని రామచంద్రరావు (చంద్రం) సతీమణి కామినేని కమలమ్మ ఎర్రజెండా బాటలో తుదిశ్వాస విడిచే వరకూ నడిచారు. భర్త సిపిఎం ఉద్యమాల్లో పనిచేస్తున్న సమయంలో ఆయనకు బాసటగా నిలిచారు. చంద్రం ఏడాది పాటు జైలుకు వెళ్లినప్పుడు మొక్కవోని ధైర్యంతో నిలబడి కుటుంబ సభ్యులను, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవడంతో పాటు పార్టీ నాయకులు చేపట్టిన ఉద్యమాలకు అన్ని విధాలుగా సహకరించారు. సూరంపల్లి గ్రామంలో దీపావళి రోజున చింతపల్లి పాపారావును కాల్చి చంపినప్పుడు అందుకు ఆమె పండుగను జరుపుకోకుండా నిరసన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమం బంగారం లాంటి నాయకుడిని కోల్పోయిందని కన్నీరు పెట్టారు. కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధం విధించిన రోజుల్లో గన్నవరంలో ఉన్న తన ఇంటికి పోలీసులు వచ్చి సోదాలు జరిపినప్పుడు బెదిరిపోకుండా మేము కమ్యూనిస్టులం అని ధైర్యంగా చెప్పారు. కమ్యూనిస్టు ఉద్యమ నేతలు ఏకే గోపాలన్, నంబూద్రిపాద్, పుచ్చలపల్లి సుందరయ్య వంటి నేతలు చెప్పిన మాటలను తూచా తప్పకుండా ఆచరించేవారు. పాత గన్నవరంలో ఉండగా నిర్బంధాలను లెక్కచేయకుండా ఇంటిపై ఎర్రజెండా ఎగురవేసిన ధైర్యశాలి కమలమ్మ. ఆమె సాధారణ పార్టీ వివాహం చేసుకోవడంతో పాటు కుటుంబంలోని ఇద్దరు పిల్లలకు సాధారణంగానే పార్టీ వివాహం జరిపించారు. గన్నవరంలో ఏర్పాటుచేసిన సుందరయ్య గ్రంథాలయాన్ని ఆమె చేతుల మీదగాని ప్రారంభించారు. పుట్టింటి నుంచి ఆడపిల్లకు రావలసిన ఆస్తులు కూడా ఆమె త్యాగం చేశారు. ఎర్ర జెండా ఉంటేనే పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులు, కార్మికుల జీవితాల్లో వెలుగు ఉంటుందని ఆమె ప్రగాఢంగా విశ్వసించారు. భర్త కమ్యూనిస్టు ఉద్యమంలో ముందుకు వెళ్లేలా ప్రోత్సహించారు. ఆమెకు నలుగురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కుమారుల్లో ఇద్దరిని సిపిఎం వైపు నడిచేలా చేశారు. ఎర్రజెండా ఆశయాల బాటలో నడవాలని పిల్లలకు చెప్పడం విశేషం. ఆమె సంస్మరణ కార్యక్రమం గురువారం సొసైటీ పేటలోని ఆమె స్వగృహంలో జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.